‘సోషల్’ బానిసలుగా విద్యార్థులు

ముదిరిపోయిన సెల్‌ఫోన్ వ్యసనం

82% మంది సోషల్ మీడియాకే అంకితం • 34% మంది వద్ద సొంత స్మార్ట్‌ఫోన్లు

విద్యకు వినియోగించేవారు తక్కువే • ఏఎస్ఈఆర్ నివేదికలో చేదు నిజాలు

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): పాఠశాల విద్యార్థుల్లో సెల్‌ఫోన్ వ్యసనం ముదిరిపోయింది. వారిలో చాలా మంది సోషల్ మీడియా మోజులో చిక్కుకుపోయారు. 14-16 ఏండ్ల మధ్య వయస్కుల్లో ఏకంగా 82% మంది తమ స్మార్ట్‌ఫోన్లను సోషల్ మీడియా కోసమే ఉపయోగిస్తున్నారు. వయసులవారీగా చూస్తే.. 14 ఏండ్ల వయస్సుల్లో 79% మంది, 15 ఏండ్ల వయస్కుల్లో 82.2% మంది, 16 ఏండ్ల వయస్కుల్లో 82.5% మంది సోషల్ మీడియాలో మునిగిపోతున్నట్టు వార్షిక విద్యాస్థాయి నివేదిక (యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్టు) వెల్లడించింది. 14-16 ఏండ్ల వయస్కులు విద్యకు సంబంధించిన విషయాలను తెలుసుకునేందుకు స్మార్ట్‌ఫోన్లను అంతంత మాత్రంగానే ఉపయోగిస్తున్నట్టు ఈ నివేదిక తేల్చింది.

బాలురే స్మార్ట్

- బాలికలతో పోల్చితే బాలురే అధికంగా స్మార్ట్‌ఫోన్లను, సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నట్టు ఏఎస్ఈఆర్ వెల్లడించింది.
- రాష్ట్రంలోని 96% మంది విద్యార్థుల ఇండ్లల్లో స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి. 97% మంది బాలురు, 94%మంది బాలికల ఇండ్లల్లో స్మార్ట్‌ఫోన్లు ఉన్నట్టు తేలింది.
- సామాజిక మాధ్యమాల నుంచి రక్షణ పొందే విషయమై విద్యార్థులకు అవగాహన బాగానే ఉన్నది. ఖాతాను బ్లాక్ చేయడంపై 67.2% మంది, పాస్‌వర్డ్ మార్చడం 62% మంది, ప్రొఫైల్‌ను గోప్యంగా ఉంచుకోవడంపై 60.8% మంది విద్యార్థులు అవగాహన కలిగి ఉన్నారు.
- చదువు కోసం స్మార్ట్‌ఫోన్లను వాడుతున్న విద్యార్థులు 61.1% మందే. బాలురలో 60.7%, బాలికల్లో 61.5% మంది చదువుల కోసం స్మార్ట్‌ఫోన్లను వినియోగిస్తున్నారు.
- విద్యార్థుల్లో 34.3% మందికి సొంత స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి. బాలురలో 39% మంది, బాలికల్లో 29% మంది సొంత స్మార్ట్‌ఫోన్లను కలిగి ఉన్నారు.
- వయసులవారీగా చూస్తే.. 16 వయస్కుల్లో 46.3%, 15 ఏండ్ల వయస్కుల్లో 29%, 14 ఏండ్ల వయస్కుల్లో 31.11% మంది స్మార్ట్‌ఫోన్లను కలిగి ఉన్నారు.
- విద్యార్థుల్లో 88.6% మంది యూట్యూబ్‌లో వీడియోలను వీక్షించేందుకు, 89% మంది అలారమ్ కోసం, 84.4% మంది సమాచార సేకరణ కోసం స్మార్ట్‌ఫోన్లను వాడుతున్నట్టు చెప్పారు.

మంచినీటి బావిలో వేడినీళ్లు

దండేపల్లి, జనవరి 29 : మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మాదాపూర్‌లో ఆవునూరి మధుకర్‌కు సంబంధించిన మంచినీటి బావిలో నీళ్ల పొగలు కక్కుతున్నాయి. చుట్టుపక్కల బావులలో చల్లగా ఉంటున్నప్పటికీ ఈ బావిలో వేడి నీళ్ల రావడంపై గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఐదారు రోజులుగా ఇలాగే రావడంతో బావికి ఉన్న విద్యుత్ మోటర్‌తో పాటు విద్యుత్ కనెక్షన్ తొలగించారు. అయినప్పటికీ పొగలు కక్కుతూ వేడినీరు వస్తున్నది. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఈఏ అస్మితను వివరణ కోరగా ఆ నీటి శాంపిల్స్ మంచిర్యాల కార్యాలయానికి పంపినట్టు తెలిపారు.

‘కగార్’ను తక్షణమే నిలిపివేయాలి

- ఎన్‌కౌంటర్లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- న్యాయస్థానాలు సుమోటోగా విచారణ చేయాలి
- ఎన్‌కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలే
- కగార్‌పై నిర్వహించిన సదస్సులో మేధావులు, వక్తలు

బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సీపీఐ నిర్వహించిన సదస్సులో మాట్లాడుతున్న మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్యే కూనంనేని, ప్రొఫెసర్ హరగోపాల్, సీనియర్ సంపాదకులు కే శ్రీనివాస్ సీపీఐ నాయకురాలు పశ్యపద్మ తదితరులు

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ ప్రాంతంలో కొనసాగిస్తున్న ‘ఆపరేషన్ కగార్’ను తక్షణమే నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వామపక్ష నాయకులతోపాటు పలువురు మేధావులు డిమాండ్ చేశారు. అక్కడ జరుగుతున్న ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ‘నక్సల్స్ పట్ల కేంద్రప్రభుత్వ రాక్షస విధానాలను ఖండిద్దాం.. ప్రశ్నించే గొంతుకలను కాపాడుకుందాం’ అనే అంశంపై సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం సదస్సు నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ప్రొఫెసర్ హరగోపాల్, మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కే నాగేశ్వర్, మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ సంపాదకులు కే శ్రీనివాస్, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీఎస్ బోస్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాల్, వామపక్షాల నాయకులు డీజీ నరసింహారావు, చలపతిరావు, మురహరి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. దేశంలో పరిస్థితులు దారుణంగా మారుతున్నాయని.. మాట్లాడినా, ప్రశ్నించినా అణచివేస్తున్నారని, నిర్బంధ వాతావరణం నెలకొన్నదని ఆందోళన వ్యక్తంచేశారు. బస్తర్ ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పగిస్తామని, అడ్డొస్తే చెట్లతోపాటు మనుషులను కూడా తొలగిస్తామని ఛత్తీస్‌గఢ్ సీఎం మాట్లాడటం ఆందోళనకరమని పేర్కొన్నారు. రాజ్యం చట్టబద్ధమైన హద్దులు దాటి బలప్రయోగ శక్తి వంద రెట్లు పెరిగిందని తెలిపారు. కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. మావోయిస్టుల తరపున గొంతును వినిపిస్తామని స్పష్టం చేశారు. నక్సల్స్ పేరుతో ప్రజలను, ప్రశ్నించే వారిని చంపితే ఉరుకోబోమని హెచ్చరించారు. మావోయిస్టులు ప్రజల కోసం అడవిలో పనిచేస్తుంటే.. అమిత్ షా మాత్రం పెట్టుబడిదారుల కోసం ప్రజల మధ్య ఉంటూ ప్రజలనే చంపిస్తున్నారని ఆరోపించారు. 2026 మార్చి నాటికి దేశంలో ఒక్క మావోయిస్టు కూడా లేకుండా చేస్తామని అమిత్ షా చేసిన ప్రకటనపై ఆగ్రహం వ్యక్తంచేశారు. విప్లవ కళాకారులు, సమాజాన్ని ప్రశ్నించే ప్రతిఒక్కరూ కమ్యూనిస్టులేనని శ్రీశ్రీ, దాశరథి లాంటివారు చెప్పారని గుర్తుచేశారు.

నాయనమ్మ కండ్లలో ఆనందం కోసమే హత్య

సూర్యాపేట, జనవరి 29 (నమస్తే తెలంగాణ) : సూర్యాపేటలో కలకలం రేపిన కులోన్మాద హత్యలో విస్తుగొలిపే నిజాలు వెలుగులోకి వచ్చాయి. నాయనమ్మ కండ్లలో ఆనందం కోసమే మనుమండ్లు ప్రేమ పెండ్లి చేసుకున్న సోదరి భర్త కృష్ణను అతి కిరాతకంగా హత్య చేసినట్టు తేలింది. ఆ తరువాత కారులో శవాన్ని 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న నాయనమ్మ దగ్గరికి తీసుకెళ్లి చూపించి ఆమె కండ్లల్లో ఆనందం చూసినట్టు నిందితులు చెప్పడం విస్మయానికి గురిచేస్తున్నది. సూర్యాపేట పట్టణంలోని మామిళ్లగడ్డకు చెందిన వడ్ల కొండ కృష్ణ(32) అదే పట్టణంలోని పిల్లలమర్రికి చెందిన భార్గవి ప్రేమించుకున్నారు. కృష్ణది ఎస్సీ సామాజిక వర్గం కాగా, భార్గవి బీసీ. వీరి పెండ్లికి భార్గవి కుటుంబం ఒప్పుకోలేదు. ఆరు నెలల క్రితం వీరిద్దరు పెద్దలను ఎదిరించి వివాహం చేసుకున్నారు. దీంతో భార్గవి కుటుంబ సభ్యులు కృష్ణపై పగ పెంచుకున్నారు. ప్రధానంగా భార్గవి నాయనమ్మ కోట్ల బుచ్చమ్మ తన మనుమరాలు వద్దన్నా పెండ్లి చేసుకోవడంతో తరచూ మనుమండ్లను ఎగతాళి చేస్తూ మాట్లాడేది. వాడిని చంపితేనే మీరు సరైన మగాళ్లురా అంటూ వారిని ఉసి గొలిపేది. దీంతో భార్గవి సోదరులు కోట్ల నవీన్, వంశీ మరింత పగ పెంచుకొని కృష్ణను అంతమొందించాలని పథకం పన్నారు. స్నేహితుడైన బైరు మహేశ్ సహాయం తీసుకున్నారు. ఈ నెల 26న సాయంత్రం కృష్ణ తన స్కూటీపై మహేశ్ ఇంటికి రాగా ఇద్దరు కలిసి పిల్లలమర్రి శివారుకు వెళ్లి మందు తాగారు. మహేశ్ మద్యం తాగగా.. కృష్ణ కూల్‌డ్రింక్ మాత్రమే తీసుకున్నట్టు తెలిసింది. కొద్దిసేపటి తరువాత మహేశ్ పక్కకు వెళ్లి నవీన్, వంశీకి ఫోన్ చేసి రమ్మన్నాడు. ఇంటికి వెళ్దామని కృష్ణ స్కూటీ తీస్తుండగా మహేశ్ వెనుక కూర్చొని కృష్ణ గొంతుకు అడ్డంగా చేయి వేసి గట్టిగా నొక్కుతుండగా నవీన్, వంశీ పరుగెత్తుకొని వచ్చి రాళ్లతో కొట్టి హత్య చేశారు. హత్యానంతరం నవీన్ తన కారు డిక్కీలో కృష్ణ శవాన్ని ఉంచాడు. పాత సూర్యాపేటలో బంధువుల ఇంట్లో ఫంక్షన్‌లో ఉన్న వాళ్ల నాయనమ్మ దగ్గరికి తీసుకెళ్లి శవాన్ని చూపించారు.

12,500 లంచం తీసుకుంటూ..

ఏసీబీకి చిక్కిన లింగంపేట ఎస్సై

వినాయక్‌నగర్, జనవరి 29: నిజామాబాద్ మండలం బోర్గాం(పీ) వద్ద ఉన్న కార్ బజార్ నిర్వాహకుడు స్వామి చిరంజీవి అనే వ్యక్తికి కారును విక్రయించాడు. చిరంజీవి లోన్ డబ్బులు చెల్లించకపోవడంతో మొదటి యజమాని రాజేశ్‌కు నోటీసులు వచ్చాయి. దీంతో అతడు లింగంపేట ఎస్సై సుధాకర్‌కు ఫిర్యాదు చేశారు. సదరు ఎస్సై కార్‌బజార్ నిర్వాహకుడికి ఫోన్ చేసి కేసు నమోదుకాకుండా ఉండడానికి 30 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో అతడు 12,500 ఇస్తానంటూ ఒప్పందం కుదుర్చుకొని, ఏసీబీని ఆశ్రయించారు. స్వామి ఎస్సైకి 12,500 ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

సహోద్యోగి నుంచి 15 వేలు లంచం

ఏసీబీకి చిక్కిన పశు వైద్యాధికారి

ఉట్నూర్ రూరల్, జనవరి 29: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం ఉద్యానాయక్ తండా పశు వైద్యాధికారి రాథోడ్ రమేశ్ బుధవారం 15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉద్యానాయక్‌తండా పశువైద్య కార్యాలయంలో వెటర్నరీ అసిస్టెంట్ జుగునాక మాధవ్‌రావు 6 నెలల క్రితం నార్నూర్‌కు బదిలీపై వెళ్లాడు. తనకు రావాల్సిన రెండు నెలల వేతనం మంజూరు చేయించాలని పశువైద్యాధికారికి విన్నవించగా లంచం డిమాండ్ చేశాడు. 15 వేలకు ఒప్పందం కుదిరింది. బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. రమేశ్ 15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్ అదుపులోకి తీసుకున్నారు.

మాట్లాడుతున్న ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లే శ్రీధర్

ఎర్రకోటలో ఆదివాసీ కళాకారులు ప్రతిభ

ఇచ్చోడ, జనవరి 29: దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోటలో నిర్వహించిన భారత్ పర్వ్ అనే కార్యక్రమంలో జిల్లాకు చెందిన కళాకారులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ అవకాశం కల్పించిన రాష్ట్ర భాష సంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ భవన్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఐఅండ్‌పీఆర్ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వర రావ్, ప్రోగ్రాం ఇన్‌చార్జి నాగరాజు, ఆదివాసీ సకల కళ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కాత్లే ఆనంద్ రావ్, కళాకారులు సారయ్య, చిట్టి బాబు, రమేశ్, రాజలక్ష్మి, వినోద్, వీర్‌రాజు, తిరుపతమ్మ, తులసి, సుస్మిత, రేఖ, సమ్మక్క, లలిత, నాగబాబు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయ కల్పించిన డ్రైవర్‌పై కేసు

గుడిహత్నూర్, జనవరి 29 : గుడిహత్నూర్‌లోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా బుధవారం జాతీయ రహదారిపై ఓ కంటైనర్ డ్రైవర్ ట్రాఫిక్‌కు అంతరాయం కల్పించడంతో పాటు పోలీసుల విధులను ఆటంకపర్చడంతో ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. సంఘటన వివరాలు ఇలా.. ఆదిలాబాద్ నుంచి నిర్మల్ వైపు కంటైనర్ వాహనాన్ని డ్రైవర్ బాబి తీసుకెళ్తున్నాడు. ఈ క్రమంలో గుడిహత్నూర్ బస్టాండ్ ఎదురుగా జాతీయ రహదారిపై నిలిపాడు. ఈ విషయమై స్థానిక పోలీసులు ఇక్కడ నిలపవద్దని ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని చెప్పారు. డ్రైవర్ వారి మాటలను వినిపించుకోకుండా అక్కడనే నిలిపాడు. ఈ విషయం తెలుసుకున్నా ఎస్ఐ మహేందర్ సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ సమస్య ఉంది.మరో చోట నిలపాలని చెప్పిన ఆయన మాటలను లెక్కచేయకుండా డ్రైవర్ నిర్లక్ష్య ధోరణి వహించాడు. వాహనాన్ని అక్కడి నుంచి తొలగించకపోవడంతో సముదాయించి పోలీస్ స్టేషన్ వరకు వాహనాన్ని, డ్రైవర్‌ను తీసుకెళ్లారు. విధులకు ఆటకం కల్పించడంతో పాటు పోలీసులపై దురుసుగా మాట్లాడడం, విధులకు ఆటంకం చేసిన వాహన డ్రైవర్ బాబిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

నూతన ఆవిష్కరణలకు సిద్ధంగా ఉండాలి

నిర్మల్ అర్బన్, జనవరి 29: సాంప్రదాయ విద్యావ్యవస్థకు ప్రస్తుత విద్యవిధానంలో సమూల మార్పులు వచ్చాయని విద్యార్థులు మారుతున్న విద్యవిధానానికి అనుగుణంగా నూతన ఆవిష్కరణలకు సిద్ధంగా ఉండాలని ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, డీఆర్డీఓ మాజీ చైర్మన్, రక్షణ శాఖ మంత్రికి సాంకేతిక సలహాదారుడు శాస్త్ర వేత్త సతీశ్ రెడ్డి అన్నారు. నిర్మల్‌లోని వాసవి పాఠశాలలో ఈ నెల 26 నుంచి నిర్వహించిన టాలెన్షియా 2025 కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. విద్యార్థులు చేపట్టిన రోబోటిక్, ఆర్టిఫిషియల్ ఇంటెటిజెన్స్,ఆదునిక సాంకేతికత తదితర అంశాల్లో రూపొందించిన ప్రదర్శనలను తిలకించారు. వాసవి పాఠశాల విద్యార్థులు తయారు చేసిన ఆవిష్కరణలను అభినందించారు. పోతారెడ్డి, లింగారెడ్డి, జగదీశ్ రెడ్డి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ముత్యం రెడ్డి, ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, శ్రీనివాస్, సుహాసిని, శైలజాయ్‌సన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శాస్త్రవేత్త సతీశ్ రెడ్డి

చెరువు భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 29 : చెరువు భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు చేపట్టాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నిర్మల్ కలెక్టర్ సమావేశమందిరంలో చెరువుల సంరక్షణ, ఇసుక, గంజాయి అక్రమ రవాణా నియంత్రణ, ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, మాదక ద్రవ్యాల నియంత్రణ అంశాలపై ఎస్పీ జానకీషర్మిలతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని చెరువుల సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు చెరువుల స్థితిగతులను పరిశీలిస్తూ వాటిని పరిరక్షించాలన్నారు. చెరువులు ఆక్రమణకు గురైనట్లు తెలిస్తే వెంటనే తొలగించాలన్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటివ రకు జిల్లాలో వివిధ పోలీస్‌స్టేషన్లలో నమోదైన గంజాయి, మాదకద్రవ్యాల కేసుల వివరాలు అడిగితెలుసుకున్నారు. వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీపీవో శ్రీనివాస్, సర్వే, ల్యాండ్ రికార్డ్ ఏడీ రాథోడ్ సుదర్శన్, భూగర్భ జలశాఖ సహాయ సంచాలకుడు శ్రీనివాస్‌బాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

భీంరావ్ పాటిల్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్

బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడిగా భీంరావ్ పాటిల్

బోథ్, జనవరి 29: సొనాలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు భీంరావ్ పాటిల్‌ను బుధవారం బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలను ఎక్కడికక్కడ ఎండగట్టాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, సొనాల గ్రామ కమిటీ అధ్యక్షుడు సోమన్న పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్

కుభీర్, జనవరి 28 : పంచాయతీలకు పదవీ కాలం ముగిసిపోయి ఏడాది గడిచింది. అయినా సర్పంచ్‌ల ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేకాధికారుల పాలనకు తెరలేపిన రేవంత్‌రెడ్డి సర్కారు రాజ్యాంగ వ్యవస్థను తుంగలో తొక్కి నిర్వీర్యం చేస్తోందని మండల గిరిజన నాయకుడు ఫకీర్‌నాయక్‌తండా మాజీ సర్పంచ్ జాదవ్ పండిత్ పేర్కొన్నారు. బుధవారం కుభీర్‌లో ఆ యన మాట్లాడుతూ మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ, ఫిబ్రవరి 14తో ముగియనున్న సహకార సంఘాల పాలకవర్గ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వానికి భయం పట్టుకుందన్నారు. ఇచ్చిన హామీలు నెవరవేర్చలేదని ఎన్నికలకు వెళ్లితే ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తారని ప్రత్యేకాధికారుల పాలనతో నెట్టుకురావడంతో పరిపాలన భ్రష్టు పట్టిందన్నారు. ఇంత దయనీయ పరిస్థితులు ఎప్పుడు తలెత్తలేదని విమర్శించారు. దమ్ముంటే వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

కుస్లిలో డీఎల్‌పీవో పర్యటన

నర్సాపూర్ (జి), జనవరి, 29 : నర్సాపూర్ (జి) మండలం కుస్లి గ్రామంలో బుధవారం డీఎల్‌పీవో రమేశ్ పర్యటించారు. పంచాయతీ రికార్డులు, డంప్‌యార్డు, నర్సరీని పరిశీలించారు. పలు వివరాలు కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి డంప్ యార్డుకు తరలించాలని పంచాయతీ కార్యదర్శి కృష్ణకు సూచించారు.

కుష్టు నివారణకు చర్యలు తీసుకోవాలి

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 29 : కుష్ఠు వ్యాధి నివారణకు సిబ్బంది చర్యలు తీసుకోవాలని డీపీవోవో రాజేశ్వర్ అన్నారు. నిర్మల్‌లోని జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో డీఎంహెచ్‌వో రాజేందర్ ఆధ్వర్యంలో స్పర్శ్ లెప్రసీ అవేర్‌నెస్ ఒరియెంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి గ్రస్తులకు శరీరం పాలిపోయి రాగిరంగు మచ్చలు, స్పర్శ లేకపోవడం పాదాలు చేతివేళ్లు తిమ్మిర్లు వంటి లక్షణాలు ఉంటాయన్నారు. కుష్ఠుపై గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. మీడియా విస్తరణాధికారి రవీందర్, పీటీ లెప్రా సొసైటీ బాధ్యులు కిషన్‌రావు, నోడల్ సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే యమలోకానికే..

రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా నిర్మల్‌లో మోటర్ సైకిల్ ర్యాలీ తీశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే జరిగే పరిణామాలపై హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్న బండిపై యమధర్మరాజు వేషధారణ వ్యక్తి బండి వెనుక కూర్చున్న దృశ్యం.

-నిర్మల్ ఫొటోగ్రాఫర్, జనవరి 29

SUPER HIT... నేడే చూడండి

PVR ఆర్.కె - బంజారాహిల్స్ 4.55PM	Cinepolis బీఎస్ఆర్ ఎ/సి - కొంపల్లి 4.20,11.00PM
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.40PM	ఏపర్ణ పినిమాస్ - వల్లగండ్ల 1.35PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.55PM	MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.00PM
PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి 1.00PM	MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 12.00PM
PVR గలేరియా - పంజాగుట్ట 7.55PM	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.35PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00PM	ASIAN పీవీ స్క్వేర్ - ఉప్పల్ 1.25,10.30PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.55PM	ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 1.40PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.35PM	GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45AM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 4.30PM	AMB ఎఎంబి - గచ్చిబౌలి 1.05PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 7.05PM	ఎఎఎ - అమీర్‌పేట్ 10.00,7.40PM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.40PM	లక్ష్మీకళ - మూసాపేట్ 2.30PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.15PM	ఏపీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.40PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 2.30PM	AMR ఎఎంఆర్ - మౌలాలి 10.40AM
INOX పత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ 4.00PM	మీరజ్ పినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.30PM
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 1.40PM	మీరజ్ పినిమాస్ - ఐడిఏల్ 4.40PM
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 2.40PM	మీరజ్ పినిమాస్ - చందానగర్ 10.30PM
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 1.15PM	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.20PM
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 1.15PM	లక్ష్మీనరసింహ - మియాపూర్ 4.20PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.55PM	ASIAN పినీమార్ట్ - ఆర్.సి.పురం 1.25,7.35PM
Cinepolis సుధ - శాలిబండ 2.10PM	JP జెపి ఎ/సి - చందానగర్ 1.45,10.40PM

పివిఆర్ యస్2 - వరంగల్ | ఆర్ఆర్ శ్రీనివాస - కరీంనగర్ | SVC జెమిని - మంచిర్యాల
పివిఆర్ వేణుమాల్ - నిమాజాబాద్ | ఎబిఆర్ సినిమాస్ - కరీంనగర్ | SVC వెంకటేశ్వర - గద్వాల్
పివిఆర్ జీవన్ రెడ్డి - ఆర్మూర్ | విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ | మురళి ఎ/సి - రాయచూర్
ఏషియన్ తిరుమల - సూర్యాపేట

SANKRANTI BLOCK BUSTER

విజయవంతమైన 3 వ వారం



సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్	మీరజ్ పినిమాస్ - ఐడిఏల్
PVR ఆర్.కె - బంజారాహిల్స్	మీరజ్ పినిమాస్ - చందానగర్
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి	AMR ఎఎంఆర్ - మౌలాలి
PVR గలేరియా - పంజాగుట్ట	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	ASIAN పీవీ స్క్వేర్ - ఉప్పల్
PVR పివిఆర్ - మూసారంబాగ్	ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి	GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ	ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి	ASIAN పినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR PRISM మాల్ - గచ్చిబౌలి	AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి	ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్	విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్	టివ